## తెలంగాణ బంజారాల రిజర్వేషన్ స్వర్ణోత్సవంలో ప్రముఖులతో పాల్గొని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్




**నమస్తే భారత్ :- హైదరాబాద్** మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ ఇందిరాగాంధీ బంజారాలకు ఎస్టి రిజర్వేషన్లు ఇచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బంజారా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు, ముఖ్య అతిధులు పాల్గొని నెక్లెస్ రోడ్లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్య అతిధులు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పీకర్ గడ్డం ప్రసాద్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రునాయక్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యే బాలు నాయక్ , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాజీ కార్పొరేటర్లు భూక్య సుమన్, సుభాష్ నాయక్ , మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ , డిఎస్ నాయక్ , సూర్యనారాయణ జగన్ నాయక్ , గణేష్ నాయక్ , శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొని నెక్లెస్ రోడ్లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశం నికి హాజరైన

**- డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్**




**నమస్తే భారత్ :-హైదరాబాద్,** తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై సభను ప్రారంభించారు.ముఖ్య అతిథి డాక్టర్ రామచంద్రనాయక్ సంఘ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ, ఫోటో %&% వీడియో రంగం అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సభలో సంఘ ప్రతినిధులు, రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన సభ్యులు పాల్గొని, సంఘ భవిష్యత్తు కార్యాచరణపై పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో సభ్యుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, ప్రోత్సాహక చర్యలు వంటి అంశాలపై చర్చ జరగడం విశేషం.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**నమస్తే భారత్ :-తొర్రూరు**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామానికి చెందిన మిట్ట సుధాకర్ ఇటీవల మృతి చెందడంతో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు గుర్తురు గ్రామ సీనియర్ మహిళా నాయకురాలు ఉమ్మగాని పద్మ-ఎల్ల గౌడ్ (పోలీస్) బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ పేదలకు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల రంగయ్య ,మాజీ 2వ వార్డు సభ్యులు పెంట సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభులు సింగారం చందర్, బొమ్మగాని స్వాతీ, వెంకటేశ్వర్లు, నాయకులు పంజాల అశోక్,ఏర్పుల బిక్షపతి,గుర్రం ఉప్పలయ్య,ఎండీ భాష, పిల్లి ఐలయ్య, ఉమ్మగాని ప్రవీణ్ , ఉమ్మాగానీ సత్యం, సతీష్,గట్టు రామన్న, గుద్దేటి అశోక్, అక్కపెల్లి యాకయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఏర్పుల రాజు, వెంకటేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మండలం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నమస్తే భారత్ :-తొర్రూరు**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో. అంటూ డివిజన్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఊరూరా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు, మాజీ వార్డ్ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్, వేలూరు శారదా మేడం, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి.ఆడపడుచులు ఆడి పడి సందడి చేశారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు. చిన్నారులు, మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఆయా గ్రామాలు, పట్టణంలోని చెరువుల వద్ద మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు.తర్వాత దగ్గరలో ఉన్న పుష్కరిణి, చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేసారు.పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా తొమ్మిది రోజులు ఈ పండుగను జరుపుకుంటారు.

## ఊరూరా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు



**నమస్తే భారత్ :-మరిపెడ.**మహిళలు ఘనంగా జరుపుకునే పూల జాతర పండుగ ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం అవుతున్నాయి. ప్రకృతి తో పాటు ప్రజల మధ్య ఉండే అనుబంధాన్ని ఆడబిడ్డల గొప్పతనాన్ని చాటి చెప్పే ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు .మహాలయ అమావాస్య అయిన నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు.ఉత్సవాల్లో తెలంగాణ పల్లెలు నగరాలు పూల పరిమళాలతో కొనసాగన్నాయి. బతుకమ్మ పండుగలో పాటలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది పాటల్లో మహిళలు ఎంతో సంతోషంగా ఆ ఊరు ఆడబిడ్డలు అందరూ ఒక చోట చేరి గౌరమ్మని ఏర్పాటు చేసుకుని చుట్టూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలా అంటూ అనుభవాలు ప్రేమను పంచుకుం టారు. అలాగే ప్రతిరోజు ఒక్కో రకం నైవేద్యం సమర్పించుకుంటూ ఈ యొక్క తొమ్మిది రోజులు మహిళలు వైభవంగా భక్తి శ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సవాల్లో పాల్గొంటారు.

## ప్రజలఆరోగ్య రక్షణలో ఆశా వర్కర్ల ల కృషి అభినందనీయం

**- అఖిలభారత ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు విజయకుమార్,**





**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21,** ప్రజల ఆరోగ్య రక్షణలో ఆశా వర్కర్ల కృషి అభినందనీయమని అఖిలభారత ఎస్సి కమిషన్ మాజీ సభ్యులు విజయకుమార్ అన్నారు. హైదరాబాదులోని కార్బన్ నియోజకవర్గం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు చేతి బ్లౌజులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సి కమిషన్ మాజీ సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో ఆశా వర్కర్లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆశ వర్కర్లు నిత్యం ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి ఆసుపత్రికి పంపించడం అదేవిధంగా గర్భిణీలు బాలింతలు విషయంలో సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని వారు దేశవ్యాప్తంగా ఆరోగ్య రక్షణ కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, ఇతర నాయకులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21,** ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ పురపాలక పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృష్టమైన సంఘటన వెల్లులోకి వచ్చిందని తెలిపారు. తిరుపతయ్య తండ్రి అంజయ్య వయసు 36 సంవత్సరాలు 19 తేదీన సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు తన పని ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చిన సందర్భంలో ఇంటికి తాళం వేసి ఉందని గమనించి మరల బయటకు వెళ్ళాడు. తన భర్త కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇల్లు గాలించిన అతని జాడ కనిపించలేదు. అదృశ్యమైన వ్యక్తి తిరుపతయ్య ఎత్తు 5.8 అడుగులు చామనఛాయ తెలుపు రంగు చొక్కా బూడిద రంగు పాయింట్ ధరించి ఉన్నాడని అతను తెలుగు భాష మాత్రం మాట్లాడతాడని వ్యక్తికి మద్యం సేవించే అలవాటు ఉందని గతంలో కూడా ఇతడు ఇంటి నుంచి వెళ్లి మరల తిరిగి వచ్చాడని ఇప్పుడు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదని ఫిర్యాదుదారులు తెలపడం జరిగిందన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

## హైడ్రా మీద మన్నువడ.. మమ్మల్ని సంపుతున్నరు.



**హైదరాబాద్ :** హైదరాబాద్లోని గాజులరామారంలో ఉద్రిక్తత నెలకొన్నది. ఆక్రమణల పేరుతో హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పనిచెప్పింది. గాజులరామారం సర్వే నంబర్ 397లో ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొగిస్తున్నారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు బోరున విలపించారు. కుక్కల మాదిరి రోడ్డున పడ్డామని కన్నీరు పెట్టుకున్నారు. హైడ్రా మీద మన్నువడ.. మమ్మల్ని సంపుతున్నరు అని శాపనార్థాలు పెట్టారు. మాకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు.. ఆ ఇల్లు లేదు, ఉన్న రేకుల గుడిసెను కూడా కూల్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పండుగ పూట మమ్మల్ని వేయించుకుని గెలిచి ఇండ్ల కూర్చోవడం కాదు. దమ్ముంటే ఇక్కడికి రేవంత్ రెడ్డి రావాలి. పోలీసోళ్లతోన బతుకమ్మ ఆడుతున్నాం.. పోలీసోళ్లు లాఠీలతో కొట్టి బతుకమ్మ ఆడిస్తున్నారు అని మహిళలు పేర్కొన్నారు.పండుగ పూట మమ్మల్ని రోడ్డు మీద పడేశారు. చిన్న గుడిసె వేసుకొని కూల్చేశారు. పండుగ పూట మమ్మల్ని ప్రశాంతంగా బ్రతకనిస్తలేరు. రేవంత్ రెడ్డి మా దగ్గరికి వస్తే రాళ్లు తీసుకొని కొడతామని గాజులరామారం హైడ్రా బాదితుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్కేటింగ్ క్రీడల్లో చిన్నారుల అద్భుత ప్రతిభ

**- క్రీడాకారులకు బహుమతులు అందజేత**
**- శారీరక దృఢత్వానికి మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదం చేస్తాయి**



**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,** నమస్తే భరత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21, స్కేటింగ్ క్రీడల్లో చిన్నారులు అత్యద్భుత ప్రతిభ కనబరచారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ఆదివారం ఎస్ కే ఎస్ కేటింగ్ గ్రౌండ్లో జరిగిన మహబూబ్నగర్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పురపాలక మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ పిల్లనగ్రోవి సంజయ్ తదితరులు ముఖ్య అతిథిగా హాజరై స్కేటింగ్ క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేస్తున్న అద్భుతమైన రోలర్ స్కేటింగ్ ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం కోటీలలో తమ ప్రతిభను తన పరిచిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను గెలుచుకున్న క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంత అ లబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్నిర్వాహకులుకోచ్లు క్రీడాకారుల తల్లిదండ్రులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాంస్కృతి,సాంప్రదాయాలక ప్రతీక బతుకమ్మ పండుగ

**- కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఆడబిడ్డలకు గౌరవం**
**- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**



**నమస్తే భారత్ :-తొర్రూరు**బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పత్రిక అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని నృత్యం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల సంస్కృతి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు మహిళలు ఆనందోత్సవాలలో జరుపుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, శ్యాంసుందర్ రెడ్డి, నర్కూటి గజానంద్, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, దొంగరి శంకర్, కుషాల్, ముదసాని సురేష్, జలీల్,మనోహర్, వెలుగు మహేశ్వరి, అనిత, చిదిరాల రవి, మహేష్ యాదవ్, చంటి, భరత్, మధు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,

## అన్నం తినలేదు.. ఆకలి అవుతుంది.



**హైదరాబాద్ :** గాజులరామారంలో హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయి. పేదల ఇండ్లను హైడ్రా బుల్డోజర్లు కూల్చివేశాయి. దీంతో నిరుపేద చిన్నారులు రోడ్డున పడ్డారు. తమ వస్తువులకు కాపలాగా ఉంటూ ఎండకు ఆకలితో అలమటించిపోతున్నారు. బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. బాధిత కుటుంబాల పిల్లలను ఓ జర్నలిస్టు పలుకరించగా.. పొద్దున నుండి అన్నం తినలేదు, ఆకలి అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ నాన్న కిరాయికి ఇల్లు వెతకడానికి వెళ్లారు. మా అమ్మనాన్న అడ్డమీది కూలీలు. పని చేస్తేనే పైసలు వస్తాయి. ఇల్లు కట్టుకునేందుకు కూడా మాకాడ పైసల్లేవు. మా ఇండ్లను పొద్దున కూలగొట్టారు. మా పుస్తకాలు కూడా మట్టిలో కలిసిపోయాయని పిల్లలు చెప్పడం అందర్నీ కలిచివేసింది.ఈ సందర్భంగా బాధిత మహిళలు బోరున విలపించారు. కుక్కల మాదిరి రోడ్డున పడ్డామని కన్నీరు పెట్టుకున్నారు. హైడ్రా మీద మన్నువడ.. మమ్మల్ని సంపుతున్నరు అని శాపనార్థాలు పెట్టారు. మాకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు.. ఆ ఇల్లు లేదు, ఉన్న రేకుల గుడిసెను కూడా కూల్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పండుగ పూట మమ్మల్ని ఏడిపిస్తున్నారు. ఈ మొగోళ్ళను పంపడం కాదు.. రేవంత్ రెడ్డి వచ్చి మాతో మాట్లాడాలి. ఓట్లు వేయించుకుని గెలిచి ఇండ్ల కూర్చోవడం కాదు. దమ్ముంటే ఇక్కడికి రేవంత్ రెడ్డి రావాలి. పోలీసోళ్లతోన బతుకమ్మ ఆడుతున్నాం.. పోలీసోళ్లు లాఠీలతో కొట్టి బతుకమ్మ ఆడిస్తున్నారు అని మహిళలు పేర్కొన్నారు.పండుగ పూట మమ్మల్ని రోడ్డు మీద పడేశారు. చిన్న గుడిసె వేసుకొని బ్రతుకుతుంటే దాన్ని కూడా కూల్చేశారు. పండుగ పూట మమ్మల్ని ప్రశాంతంగా బ్రతకనిస్తలేరు. రేవంత్ రెడ్డి మా దగ్గరికి వస్తే రాళ్లు తీసుకొని కొడతామని గాజులరామారం హైడ్రా బాదితుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

